
www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 26 ఆగస్టు 2023

5

తిరుపతి



24 మందితో టిటిడి పాలకమండలి

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి పాలకమండలి సభ్యుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. 24 మంది సభ్యులతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఎంఎల్ఎ కోటాలో పొన్నాడ వెంకట సతీష్ కుమార్, సామినేని ఉదయభాను , ఎం. తిప్పే స్వామిలను ఎంపిక చేసింది. సిద్ధవతం యానాదయ్య, చందే అశ్వర్థ నాయక్, మేకా శేషుబాబు, ఆర్.వెంకట సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి గారి సీతారామ రెడ్డి, గాదిరాజు వెంకట సుబ్బరాజు, పెనక శరత్ చంద్ర రెడ్డి, రామ్ రెడ్డి సాముల , బాలసుబ్రమణియన్ పళనిసామి, విశ్వనాథ్ రెడ్డి, గడ్డం సీతారెడ్డి, కృష్ణమూర్తి వైతినాథన్, సిద్ద వీర వెంకట సుధీర్ కుమార్, సుదర్శన్ వేణు, నెరుసు నాగ సత్యం, ఆర్.వి.దేశపాండే, అమోల్ కాలే, డా. ఎస్. శంకర్ మిలింద్ కేశవ్ నార్వేకర్ , డాక్టర్ కేతన్ దేశాయ్, బోరా సౌరభ్‌లకు బోర్డులో చోటు దక్కింది.

కేసులు లేని గ్రామంగా 'రాయల్‌చేను'

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

రాయల్‌చేను యానాది కాలనీ ప్రజలకు ఆధార్, రేషన్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, హై కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం గుడిపాల మండలం చిత్తపార పంచాయతీ రాయల్ చేను యానాది కాలనీ నందు తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపిడిఓ రాజశేఖర్ రెడ్డిలతో కలసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అజాదికా అమత్ మహోత్సవం జరుపుకుంటున్న మనం ఇంకా అమాయకులు, అవినీతి తెలియని గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు లేకుండా ఉంటే చాలా బాధగా ఉందన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రాయల్‌చేను యానాదులకు ఆధార్, రేషన్‌కార్డులు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే అవకాశం కల్పించాలన్నారు. యానాదులు ఇంకా పూరి గుడిసెలోనే ఉన్నారని, వారికి గృహాలు మంజూరు చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. గిరిజన పిల్లలను బడికి పంపించాలని, బాల్య వివాహాలు చేయరాదని సూచించారు. రాయల్‌చేను యానాది ప్రజలు బస్సు సౌకర్యం కల్పించాలని జడ్జికి విన్నవించగా వెంటనే ఎపిఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌తో మాట్లాడి చిత్తూరు వయా చిత్తపార, వేలూరుకు, వేలూరు నుంచి వయా చిత్తపారకు బస్సు నడుపుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ట్రై సైకిల్ కావాలని జడ్జి దృష్టికి తీసుకురాగా సంబంధిత శాఖకు ఫోన్ చేసి ట్రై సైకిల్ అందించాలని ఆదేశించారు. హైకోర్టు వారు ఎలాంటి కేసులు లేని గ్రామాలను గుర్తించాలని ఆదేశాలు ఇచ్చారని, ఈ మేరకు చిత్తూరు జిల్లా గుడిపాల మండలం చిత్తపార పంచాయతీ రాయల్‌చేను యానాది కాలనీలో ఎటువంటి కేసులు లేవని గుర్తించామన్నారు. నివేదికను రాష్ట్ర హైకోర్టుకు పంపుతామన్నారు. రాయల్‌చేను యానాదికాలనీని ఆదర్శ కాలనీగా హైకోర్టు ప్రకటిస్తుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే ఇక్కడి ప్రజలే కలసి మెలసి పరిష్కరించుకుంటున్నామని యానాది ప్రజలు తెలిపారు. యానాది కాలనీ సమీపాన ఉన్న కొంత భూమిలో అందరూ కలసి వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా ఉంటే ఎలాంటి కేసులూ, సమస్యలు ఉండవన్నారు. మండల స్థాయి అధికారులు ఒక్కసారైనా నెలలో గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్. మూర్తి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓంకార్, సహాయ ప్రాజెక్టు అధికారి (పబ్లిసిటీ) పి.వెంకట్రమణ, స్వచ్ఛంద సంస్థ నుండి రమాదేవి, అటవీ, విద్య,పోలీస్,వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటర్ పాల్గొన్నారు.

గిరిజన కాలనీల్లో నెలకోసారి అధికారులు పర్యటించాలి
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ. కరుణ కుమార్



రాయల్‌చేను గిరిజన కాలనీలో జడ్జి క్షేత్రస్థాయి పరిశీలన

జంతు సంక్రమణ వ్యాధులపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జంతువుల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి జంతువుల ద్వారా వ్యాపించు వ్యాధులు, వాటి నివారణ గురించి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతువుల నుండి కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుక్కలు కరిచినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రథమ చికిత్స ఇంటి దగ్గరే తీసుకొని దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా టిటి, ఏ ఆర్ వి వ్యాక్సిన్ వేసుకోవాలని, ఆలస్యం చేసిన ఎడల ప్రమాదకరమని అన్నారు. వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ వేయించడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో డిపిఓ, పట్టణ పరిధిలో మున్సిపాలిటీ సిబ్బంది తగు చర్యలు తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.శ్రీహరి, డిపిఓ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, డిసిహెచ్ఎస్ ఆనంద్ మూర్తి, ఉష కళావత్, వైరాలజీ స్విమ్స్ తిరుపతి, జూ పార్క్ చీఫ్ క్యూరేటర్ సెల్వం పాల్గొన్నారు.



ష వ్యాధులపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి

5-18 ఏళ్ల బాలబాలికల వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేయాలి

తిరుపతి టౌన్ : 5 నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికల వివరాలు ఆన్లైన్లో శత శాతం నమోదు చేయాలని సంబంధిత అధికారులను, జిఈఆర్ వందశాతం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ సమావేశ మందిరం నందు విద్యా శాఖ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే నివేదిక పై, బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు, విద్యార్థుల సమాచారం 100 శాతం ఆన్లైన్లో నమోదు చేయడానికి జిల్లా విద్యా శాఖ అధికారి, మండల విద్యా శాఖ అధికారులు, సెక్టోరియల్ ఆఫీసర్లతో, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వారితో సమావేశం నిర్వహించారు. ఇంకనూ బడిలో చేరని, నమోదు కాని విద్యార్థులను బడిలో చేర్పించేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 5 నుండి 18 సంవత్సరాలలోపు గల 40,414 మంది విద్యార్థుల వివరాలు నమోదు కాలేదని, అందులో పదవ తరగతి పాస్ అయి, ఇంటర్మీడియట్ జాయిన్ కాని పిల్లలు, పాఠశాలలో కళాశాలలో చేరిన పిల్లల వివరాలను, వలసపోయిన విద్యార్థులను గుర్తించి వారి వివరాలను సంబంధిత పాఠశాల, కళాశాల యాజమాన్యాలు 100 శాతం చైల్డ్ ఇన్ఫో పోర్టల్ లో నమోదు చేయాలనీ అన్నారు. ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, డి ఎల్ డి ఓ సుశీలాదేవి, నాడు- నేడు ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్ర రెడ్డి, ఆర్ఐఓ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్వీయూలో పర్యావరణ విభాగాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ సైన్స్‌ను కెమిస్ట్రీ డిపార్ట్మెంట్‌లో విలీనం చేయడం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020కి విరుద్ధమైన అంశమని, ఎస్వీయూ అధికారులు వెంటనే ఈ ఆలోచనను విరమించుకోవాలని ఎస్వియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అకాడమిక్ కన్సల్టెంట్స్ డాక్టర్ కె.కిరణ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కె.కిరణ్ మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా 1989లో గుర్తింపు పొంది ఏర్పడిన డిపార్ట్మెంట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ ఇప్పటి వరకు కొన్ని వందల మంది విద్యార్థులకు పర్యావరణంపై పూర్తిస్థాయి అవగాహన, పరిశోధనలు చేయించి నేడు ప్రపంచ దేశాలలో ఉన్నత హోదాలలో పని చేసే విధంగా తయారు చేశామన్నారు. కానీ ఎస్వీయూలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020కి వ్యతిరేకంగా, సంబంధిత డిపార్ట్మెంట్ వారి అభిప్రాయాన్ని సేకరించకుండా రేష్నలైజేషన్ నెపంతో కెమిస్ట్రీ విభాగంలో కలపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సు ప్రాముఖ్యత పెరుగుతున్న నేపథ్యంలో ఎస్వీయూలో ఇలా జరగడం ఇటు విద్యార్థులకు, అటు సమాజానికి హాని కలిగించే అంశమేనన్నారు. దీనిపై రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కూ ఫిర్యాదు చేయనున్నమన్నారు. న్యాయ పోరాటానికి దిగుతామన్నారు. ఎన్ఈపి 2020 ఒకే దేశం- ఒకే విద్యా విధానం అనే నినాదానికి ఎస్వీయూ అధికారులు తూట్లు పొడుస్తున్నారన్నారు. తాత్కాలిక నియామకాలతో యూనివర్సిటీల్లో బోధిస్తున్న టీచింగ్ స్టాఫ్ కు రాష్ట్ర ప్రభుత్వం 110 జీవో ద్వారా గౌరవ వేతనాలకు సంబంధించి పే పెంచాలని సూచిస్తున్నా ఇప్పటివరకు ఎస్వీయూలో 110 జీవోను అమలు చేయకపోవడం అధికారుల ఉదాసీనతకు అద్దం పడుతోందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని ఎస్వీయూ అధికారులు ఈ విలీన ప్రక్రియలను నిలుపుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ కె. అబ్రహం, డాక్టర్ ఎం. శ్రీనివాసులు, పరిశోధక విద్యార్థులు వీరన్న ఆచారి, సురేంద్ర, త్రిపురేశ్వర్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

చిత్తూరుఅర్బన్: ఈనెల 27వ తేది స్థానిక రాములవారి గుడివీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జైన్ సంఘం ప్రతినిధి సుభాష్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచిత భోజనం, రవాణా, వసతి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడేవారు ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వైద్య పరీక్షలకు వచ్చేవారు ఆధార్‌కార్డు తప్పని సరిగా తీసుకురావాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ప్రజాశక్తి -కుప్పం

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి కుప్పంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా... గుడిపల్లి మండలం గుడి కొత్తూరుకు చెందిన వినోద్ కుమార్ (25) కుప్పం పట్టణం ప్యాలెస్ రోడ్ లోని ఓ లాడ్జిలో రూమ్ తీసుకున్నాడు. అయితే ఏం జరిగిందో తెలియదు గానీ సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వినోద్ కుమార్ ఆరోగ్యం బాలేదంటూ ఇద్దరు మహిళలు అంబులెన్స్‌లో అతన్ని కుప్పం పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మతదేహాన్ని అంబులెన్స్ లో ఇద్దరు మహిళలు గుడిపల్లి మండలం గుడి కొత్తూరు గ్రామంలోని మతుడి ఇంటికి తీసుకెళ్లగా కుటుంబ సభ్యులు షాకుకు గురయ్యారు. ఇంటి నుండి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వెళ్లిన వినోద్ కుమార్ రాత్రి శవమై రావడంతో అసలు ఏం జరిగిందో తెలియక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం పోలీసులు రాత్రి 11 గంటల ప్రాంతంలో కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వినోద్ కుమార్ మృతదేహాన్ని ఇంటివద్దకు తీసుకెళ్లిన ఇద్దరు మహిళలను పోలీసులు విచారిస్తున్నారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.



సమరభేరిని జయప్రదం చేయండి : సిపిఎం



పోస్టర్స్‌ను విడుదల చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఆలిండియా కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా సమర భేరి నిర్వహిస్తున్నదని, అందులో భాగంగా రాష్ట్రంలో ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు జరిగే కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదం చేయాలని శుక్రవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధిక ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్య ప్రజానీకం అతలాకతులమవుతున్నారని తెలిపారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారు. దీంతో కోట్లాదిమంది నిరుద్యోగుల సమస్య తీవ్రతరం అవుతోందన్నారు. 1న సచివాలయాల్లో అర్జీలు ఇవ్వాలని, 4న మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కె.సురేంద్రన్, కార్యకర్తలు అయ్యప్ప, సుబ్రమణ్యం, లోకనాథం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : కమిషనర్

చిత్తూరు అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తూ వివిధ కారణాలతో ఇటీవల మరణించిన అవుట్సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచే కార్యక్రమానికి నగర కమిషనర్ డా. జె అరుణ శ్రీకారం చుట్టారు. నగరపాలక సంస్థ చరిత్రలో మొదటిసారిగా ఔట్సోర్సింగ్ కార్మికుల మృతుల కుటుంబాలకు మట్టి ఖర్చులను అందించారు. నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తూ వివిధ కారణాలతో ఇటీవల మరణించిన ఇంజనీరింగ్ అవుట్సోర్సింగ్ కార్మికులు రెడ్డప్ప, టి.రామమూర్తి, ఆర్.మురుగన్ ల కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల కింద ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున సాయం అందించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల కుటుంబాలకు నగరపాలక సంస్థ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ వెంకట ప్రసాద్, ఎంహెచ్వో డా లోకేష్ పాల్గొన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.రామమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





టీటీడీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఖాళీగా ఉన్న తొమ్మిదివేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడలో జరిగిన జాతీయ సెమినార్‌లో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, టిటిడిలో 9వేల పోస్టులను నింపాలని కోరారు. టిటిడిలో గత 15 సంవత్సరాల నుంచి ఒక్క పోస్టు భర్తీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సుమన్, రూప్‌చంద్, భాస్కర్, కృష్ణా పాల్గొన్నారు.

తరిగొండ వెంగమాంబకు పుష్పాంజలి

తిరుపతి సిటి : భక్త కవయిత్రి మాతశ్రీ తరిగొండ వెంగమాంబ 206వ వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద గల ఆమె విగ్రహానికి టీటీడీ అధికారులు శుక్రవారం ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అన్నమాచార్య కళామందిరంలో రెండు రోజుల పాటు జరిగిన వర్ధంతి ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.లత తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక ప్రతిభావంతుల నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మహతి కళాక్షేత్రం వేదికగా ప్రేరణ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రతిభావంతులు(చిన్నారులు)చే ఉచిత నృత్య, గాన ప్రదర్శన నిర్వహించనున్నామని సొసైటీ సభ్యులు దిగ్విజయ్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2007 సంవత్సరం ఆగస్టు 15న కళాశాల విద్యార్థులచే ఈ ప్రేరణ హెల్పింగ్ సొసైటీని ప్రారంభించామన్నారు. ఆనాటి నుండి ప్రతి నెలా ఏదో ఒక ఎన్‌జీఓకు వెళ్ళి అక్కడి పిల్లలు, వృద్ధులను సంతోషింపజేస్తుంటామన్నారు. ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిషి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

31న జరిగే పీజీ నాలుగో సెమిస్టర్ వాయిదా వేయాలి

క్యాంపస్ : స్థానిక శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని రిజిస్ట్రార్ ఆచార్య హుస్సేన్‌కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం శుక్రవారం ఇచ్చారు. ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్న మాట్లాడుతూ ఈనెల 31 తేదీ నుండి ఎస్సై పరీక్ష క్వాలిఫై అయిన విద్యార్థినులకు గుంటూర్లో దేహదారుఢ్య పరీక్షలు ఉండడంతో మన విశ్వవిద్యాలయంలో 4 వ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అనేకమంది ఎస్సై పరీక్ష క్వాలిఫై అయిన విద్యార్థులుఉన్నారు. అదే సమయంలో 31వ తేదీనే నాలుగో సెమిస్టర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని షెడ్యూల్ విడుదల చేయడంతో విద్యార్థినిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున విద్యార్థుల సమస్యను దష్టిలో ఉంచుకొని నాలుగో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన రిజిస్ట్రార్ హుస్సేన్ ఈ విషయంపై ప్రిన్సిపాల్‌తో సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్య పరిష్కరిస్తామన్నారు.



విధులు బహిష్కరించిన అకడమిక్ కన్సల్టెంట్లు

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ హోదాను మార్పు చేస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ అని ఇవ్వాలని కోరుతూ శ్రీనివాస ఆడిటోరియం నుంచి పరిపాలన భవనం మీదుగా ర్యాలీగా వెళ్లి 'జగనన్న పై మాకు నమ్మకం ఉంది మాకు న్యాయం చేస్తారు' అంటూ నినాదాలతో వర్సిటీ పరిపాలన భవనం ఎదుట హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష , ఉపాధ్యక్ష కార్యదర్శులు కల్లూరు కిషోర్ రెడ్డి, ఐఎస్ కిషోర్, ఆనంద అమతరాజ్ మాట్లాడుతూ వర్సిటీలో పనిచేస్తున్న ఆచార్యుల వయసు 62 నుంచి 65 పెంపు జూలై 29వ తేదీ జీవో వచ్చిన వెంటనే 30వ తేదీ సెలవు దినంగా ఉన్నా వర్సిటీ విసి తన విచక్షణ అధికారంతో వెంటనే జీవోను పాస్ చేసి ఇంప్లిమెంట్ చేశారన్నారు. అటువంటి విచక్షణ అధికారం అకడమిక్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్న తమ పట్ల ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఎంసి ఓబులేసు, సురేష్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డీ, కుమార్ రాజు, శివశంకర్, దాము, శివప్రసాద్ పాల్గొన్నారు.



వేడుకగా అమ్మవారి వరలక్ష్మీ వ్రతం



తిరుచానూరు ఆలయంలో టిటిడి చైర్మన్ దంపతులు

ప్రజాశక్తి - తిరుచానూరు / తిరపతి టౌన్

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం శ్రీ వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారుచీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. 12 రకాల నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది.

భక్తులను విశేషంగా అకట్టుకున్న వ్రత మండపం

టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా అకట్టుకుంది. 20 మంది సిబ్బంది, 2 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 20 వేల కట్ ఫ్లవర్స్ తో ఐదు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థానమండపం, వ్రత మండపాన్ని సుందరంగా అలంకరించారు. ఇందులో తమలపాకులు, ఆపిల్, ద్రాక్ష, డ్రాగన్ ఫ్రూట్, మొక్కజొన్న, పైనాపిల్ వంటి ఫలాలు, వివిధ సంప్రదాయ పుష్పాలతో వ్రత మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు , జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం దంపతులు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరిత, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ కుమార్, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏవీఎస్ఓ శైలేంద్రబాబు పాల్గొన్నారు.

తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలోనూ..

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఉదయం 5గంటల నుంచి 6 గంటల వరకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు, 8.45 నిమిషాలకు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ అనగా అమ్మవారిని గాజులతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే దేవస్థానం నందు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం పూజలు ఉదయం 9గంటలకు ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు మంగ్లీ గాయకురాలు గంగమ్మ ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ చైర్మన్ కట్టా గోపి యాదవ్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అర్చకులు ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పి. ధన శేఖర్, వి. కష్ణమ్మ, టి. భారతి, ఆలయ కార్యనిర్వహణాధికారి యం. ముని కష్ణయ్య తెలిపారు.



వెంగమాంబ వర్థంతి

కరుణాకర్‌రెడ్డిని కలిసిన గాయని మంగ్లీ

తిరుపతి టౌన్ : టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో ప్రముఖ గాయని మంగ్లీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ సినీ గాయని మంగ్లీ . ఇటీవల తాతయ్య గుంట గంగమ్మ జాతర పాటను పాడిన సంగతి విదితమే.. ఈ కార్యక్రమంలో ఈవెంట్స్ ఆర్గనైజషన్ కిషన్ ఉన్నారు.

విశ్వవిద్యాలయాల బ్లాక్ గ్రాంట్‌ను పెంచాలని వినతి

గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర ప్రతినిధులు



ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల కులపతి జస్టిస్ అబ్దుల్ నజీర్ ని శుక్రవారం రాజ్ భవన్ లో ఏబీఆర్ ఎస్ఎం కలిసి పుష్పగుచ్ఛం, దుశ్శాలువతో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల నియామకానికి అనేక సంవత్సరాలుగా అడ్డంకిగా కోర్టులలో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వటం ద్వారా కోర్టు కేసులు పరిష్కారం అయ్యేందుకు సహాయం చేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం ఇస్తున్న బ్లాక్ గ్రాంటు ఉద్యోగుల జీతాలకు కూడా సరిపోనందున భవన నిర్మాణాలు, ప్రయోగశాలలు వంటి మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక వనరులు లేనందున విశ్వవిద్యాలయాల బ్లాక్ గ్రాంట్ ను పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం విశ్వవిద్యాలయాలలో చేపడుతున్న అధ్యాపకుల రేషనలైజేషన్ వలన అనేక పోస్టులు తగ్గుతున్నందువలన రేషనలైజేషన్ ని వెంటనే ఆపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రములోని విశ్వవిద్యాలయాలలో ఉన్న దాదాపు నాలుగువేల అధ్యాపకుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని విన్నవించారు. రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాలకు పాలకమండలిలో లేనందువలన విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయాలతో సంబంధం లేని వారిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఉప కులపతులుగా సీనియర్ అధ్యాపకులను, బహుముఖ ప్రజ్ఞాశాలలను నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగినేని రంగనాథ్, ప్రతినిధులు ప్రొఫెసర్ ఆర్ రామచంద్రన్, డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ రంజని, డాక్టర్ సంధ్య ఆదిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : విద్యార్థులు చిన్న వయసు నుంచే క్రమశిక్షణ, దేశభక్తి అలవర్చుకోవాలి పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌సీసీలో ప్రత్యేక ప్రతిభను కనబరిచారు. ఈనెల రెండు, మూడో వారాల్లో తిరుపతిలో జరిగిన ఎన్ సి సి ట్రైనింగ్ క్యాంప్‌లో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇ.ఇలంగోవన్, అబ్దుల్ కలామ్ పాల్గొని ప్రతిభ చూపారు. విదార్థులను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసులురెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కోటీశ్వరయ్య, ఎన్‌సీసీ అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు నరసింహులు, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

భాకరాపేట సీఐగా సురేంద్రరెడ్డి



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఇక్కడ సీఐగా పనిచేస్తున్న తులసీరామ్ బదిలీపై వెళ్లడంతో తిరుపతి రూరల్ ముత్యాలరెడ్డిపల్లి స్టేషన్ లో పనిచేస్తూ బదిలీ పై భాకరాపేట సర్కిల్ ఆఫీసు కు వచ్చారు. శుక్రవారం ఆయన భాకరాపేట కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

గంభూషియా చేపలతో దోమల ఉత్పత్తికి కట్టడి



ప్రజాశక్తి-దొరవారిసత్రం: మలేరియా, డెంగీ వ్యాధుల కట్టడికి, దోమల లార్వాల నిర్మూలనకు గంభూషియా చేపలు ఎంతో ఉపయోగపడతాయని దొరవారిసత్రం వైద్యాధికారి చైతన్య అన్నారు. శుక్రవారం సూళ్లూరుపేట మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్ తెచ్చిన గంభూషి యా చేప పిల్లలను దొరవారిసత్ర కేంద్రంలో ఉన్న నీటి కోనేరులో వదిలారు. ఈ చేప పిల్లలు నిల్వ ఉన్న నీటిలో దోమల ద్వారా ఉత్పత్తి అయిన లార్వాలను ఆహారంగా తీసుకోవడంతో లార్వా దోమగా మారకముందే వాటిని ఆహారంగా సేవించడంతో ఎన్నో వేల రకాల దోమలను నియంత్రించే అవకాశం ఉంటుందని మలేరియా సభ్యులు అధికారి అంటున్నారు. రసాయనాలు పిచికారి చేసి దోమలని కట్టడి చేయడం ఒక విధానం అయితే, గంబుషియా చేపల ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టే విధానం మరొకటని అన్నారు. మండల కేంద్రంలోనికోనేరు, ఏ కొల్లు గ్రామంలోని పెద్ద నేల బావి, నేలపట్టు గ్రామంలో కుక్కల గుంట చెరువు, ఎన్ ఎం అగ్రహారం లోని కోనేరు, ముత్తరాజపాలెంలో ఉన్న బావిలో కూడా ఈ చేపలను విడవడం జరిగింది. కార్యక్రమంలో ఆయా సచివాలయ పరిధిలోని ఆరోగ్య సిబ్బంది సుధాకర్, ఎం ఎల్ హెచ్ పి మౌనిక,శ్రావణి, ఆశ కార్యకర్తలు మంజుల, అన్నపూర్ణ, నేలపట్టు గ్రామంలో ఏఎన్ఎం వెంకమ్మ, హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సచివాలయ ఏఎన్ఎం రమణమ్మ, సుభాషిని, సుదర్శనమ్మ, పోలిరెడ్డి పాలెం సచివాలయ పరిధిలో రత్నయ్య, ఆశ కార్యకర్త స్వాతి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి మున్సిపాలిటీకి పవార్ పేరు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మున్సిపల్ పురపాలక సంఘానికి మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతారాం జే పవార్ పేరును పెడతామని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక ది స్కూల్ లో శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతారాం పవార్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ గా, ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా పవార్ చేసిన సేవలు కొనియాడదగినవన్నారు. ఆయన సేవలను ప్రజలు గుర్తించుకునేలా శ్రీకాళహస్తి పురపాలకసంఘానికి ఆయన పేరు పెడతామని తెలియజేశారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, టీడీపీనియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి పవార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ద్రవిడలో ఉపన్యాస కార్యక్రమం

ప్రజాశక్తి-కుప్పం : ద్రవిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్ ఆధ్వర్యంలో "ఆధునిక కన్నడ కావ్యం – మాండలిక వైవిధ్యాలు" అన్న అంశంపై శుక్రవారవం ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కోలారు మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కన్నడ విభాగాధిపతి డా.సి.ఎ.రమేష్ విచ్చేసి మాట్లాడారు. ఆధునిక కన్నడ కావ్యాల్లో మాండలిక వైవిధ్యాల గురించి అనేక ఉదాహరణలు తెలిపారు. నవోదయ, నవ్య, సమన్వయ, దళిత కావ్యాలపై తేడాలను గురించి వివిధ పద్ధతుల్లో భాషలకు ఎలా వాడుతారో తెలిపారు. ద్రావిడ భాషల్లో ఉన్న కవులు కవిత్వాలు సమానమైన సారాంశాన్ని పొందివుంటుందని తెలిపారు. కవులు స్థానిక పదాలని కవిత్వాల్లో ప్రభావం కోసం చాలా బాగా వాడుతారని తెలిపారు. చాలా మంది కవులు ద్రావిడ మూలాల నుంచి వచ్చిన శబ్దాలను ఉపయోగించారన్నారు. కేవలం కన్నడ భాషలో మాత్రమే కాకుండా తమిళం, తుళు, మలయాళం, తెలుగులో కూడా ఇలాంటి ప్రయత్నాలు కనబడుతుందని, అది కవిత్వానికి అందాన్నిస్తుందని తెలిపారు. వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య బి.ఎస్.శివకుమార్... ప్రత్యేక ఉపన్యాసకులు రమేష్ గారు ప్రస్తావించిన విషయాలు ద్రావిడ తులనాత్మ సాహిత్యానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్ మాట్లాడుతూ... కన్నడ విభాగం ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక ఉపన్యాసాలన్నీ విద్యార్థులందరికీ ఎంతగానో ఉపయోగపడేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అందరు విద్యార్థులకు ఈ ఉపన్యాసాలు చేరాలన్న ఉద్దేశంగా ప్రత్యక్షంగానే కాకుండా ఆన్‌లైన్ లింకులను సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన డా.సి.ఎ.రమేష్‌ను వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య జయలలిత, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-సోమల: రోటరీ క్లబ్ తిరుపతి వారి ఆధ్వర్యంలో అరవింద్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం 27వ తేదీ సదుం సమీపంలోని గార్గేయ నది ఒడ్డు పై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య శిబిరం ఉంటుందని ,వైద్య శిబిరానికి వచ్చేవారు తమ వెంట ఆధార్ కార్డు తీసుకురావాలని, దగ్గర చూపు దూర చూపు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు చేయబడునని, ఇదే వైద్య శిబిరం నందు రక్తపోటు, మధుమేహం పరీక్షలు ఉచితంగా చేయబడునని, వైద్య శిబిరంలో వైద్యుల పరీక్ష అనంతరం ఆపరేషన్‌కు ఎంపికైన వారిని అదే రోజు మధ్యాహ్నం ఉచితంగా అరవింద్ హాస్పిటల్కు తీసుకువెళ్లి మరుసటి రోజు ఆపరేషన్ చేసి తర్వాత వారిని క్షేమంగా గమ్యస్థానాలు చేర్చడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల స్థాయి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చంద్రయాన్-3 .. మర్రిమొక్క

ప్రజాశక్తి-పలమనేరు: చంద్రయాన్–3 విజయానికి గుర్తుగా పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర ఘంటాఊరు సమీపంలో చెరువుగట్టు వద్ద ఓ మర్రి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆ మొక్కకు అందరూ కలిసి చంద్రయాన్–3 మొక్కగా నామకరణం చేశారు. ప్రతి ఒక్కరూ తనకంటూ చెప్పుకోవడానికి మహావృక్షాలను పెంచాలని దేవేంద్ర కోరారు. కార్యక్రమంలో నేతాజి, సిద్దయ్య , కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలందరూ సమన్వయంతో పనిచేస్తాం

ప్రజాశక్తి వెంకటగిరి : వెంకటగిరి రాజుల ప్యాలెస్ లో రాజా కుటుంబీకులు ఎస్ వి బి సి చైర్మన్ శ్రీ సాయి కష్ణ యాచేంద్ర తో సుదీర్ఘంగా రాజకీయ మంతనాలు... వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వెంకటగిరి పరిశీలకుడు చంద్రశేఖర్ రెడ్డిజరిపారు. ఈ సందర్భంగా ఎస్వీబీసీ చైర్మన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో విజయం కోసం వైసిపి పార్టీని బలోపేతంకునా వంతు కషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకుడు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతంలోని వైసిపి పార్టీ బలంగా చిన్నచిన్న లోపాలను నియోజవర్గంలో అసంతప్తి నేతలతో సుదీర్ఘంగా వారితో కలిసి చర్చిస్తున్నామని,రానున్న సాధారణ ఎన్నికలకు వైసిపి అసంతప్తి నేతలు ఒకే గొడుగు కిందకి తీసుకొస్తానని ఈ సందర్భంగా మీడియాకుఆయన వెల్లడించారు. ఈనెల 29 తేదీన జరగనున్న జాబ్ మేళా కరపత్రాలను ముగ్గురు కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు జిల్లా ప్రచార కార్యదర్శి నెమళ్ళపూడి సురేష్ రెడ్డి, వైసీపీ నాయకులుయస్ద్ దాని, తదితరులున్నారు.

రాష్ట్రంలో రాబోయేది టీడీపీ ప్రభుత్వమే

గుడిపల్లి బహిరంగ సభలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలంలో నాలుగు రోజులు కుప్పం నియోజకవర్గ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ యాత్ర ముగింపు బహిరంగ సభలో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పట్టభద్రుల తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాబోయే 2024 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వమే రాబోతుందని ఈ వైసీపీ తాటాకుల చప్పుడుకు టిడిపి నాయకులు కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సంక్షేమం, అభివృద్ధి అనే రెండు నినాదాలతో ముందుకు సాగుతారని.. రాష్ట్రంలో అభివృద్ధి చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీయేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు అదేవిధంగా నాలుగు రోజులు మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ఈ సైకిల్ యాత్ర విజయవంతంగా పూర్తిచేసిన యువతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన కొనసాగుతుందని ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని కాబట్టి మండలంలోని నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి లక్ష ఓట్లు మెజార్టీ చంద్రబాబుకు తీసుకురావాలని ప్రతి ఒక్కరు ఆ దిశగా కార్యచరణకు పూనుకోవాలని ఆయన నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. మండలంలోని 18 గ్రామ పంచాయతీల నుండి కార్యకర్తలు, నాయకులు భారీగా ఈ బహిరంగ సభకు రావడం ఎంతో సంతోషదా యకమన్నారు.

వైద్య శిబిరం విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-నగరి: సీఎం నగరికి విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటుచేయనున్న మెడికల్ క్యాంపును సిబ్బంది పూర్తి స్థాయిలో నిబద్ధతతో వ్యవహరించి విజయవంతం చెయ్యాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ రవి రాజు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధి పుదుపేట నార్త్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్యులు, వైద్యసిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్యాలరీ నందు మెడికల్ స్టాఫ్ అలాట్మెంట్, మెగా మెడికల్ క్యాంపు లు, రోడ్ షో నందు మెడికల్ క్యాంపుల నిర్వహణ సంబంధిత విది విధానాల వివరించారు.

రైతులకు ఉలవల పంపిణీ



ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని గుండుగల్లు పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ ఉలవలను రైతులు అందజేసినట్లు వ్యవసాయ అధికారి హరిత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో ఉలవలు 10 కేజీల బ్యాగు రూ.1080 ఉండగా ప్రభుత్వం రూ.864 లకు సబ్సిడీ ఇస్తూ కేవలం రూ.260 లకే పంపిణీ చేస్తుందని తెలిపారు.

సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు రైతు భరోసా కేంద్రం వద్ద సర్పంచి భాష మసూద్ రైతులకు రాయితీపై ప్రభుత్వం అందజేస్తున్న ఉలవ విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామనారాయణ, పాలేటి, విజయ్ కుమారి రైతులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలోశుక్రవారం ఎమ్మెల్యే సందర్శించారు ఇందులో భాగంగా మొట్టమొదట సచివాలయంలో గ్రామ సచివాలయంలో ప్రభుత్వం వారు అందించిన సబ్సిడీ ఉలవలు రైతులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ పరిధిలోని 666 నుంచి ప్రభుత్వం వారు అందించిన పథకాల గురించి వివరించారు గ్రామంలో డ్రైనేజీ కాలువలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలియపరిచారు. ఆయన స్పందిస్తూ త్వరలోనే నిర్మిస్తామని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ కార్యదర్శి మొగసాలక్రిష్ణమూర్తి , మండల ఎంపిపీ రెడ్డప్ప దయానంద గౌడ ,ప్రహ్లద , బాలాజి నాయుడు , వైస్ ఎంపీపీ లు నారాయణ స్వామి,జయకుమార్ .జ్యోతి శ్రీ నివాసులు సర్పంచ్,కేశవ ఎంపిటీసీ తనయుడు కేశవులు, మండల సచివాలయ కన్వీనర్ కార్తికేయన్, మండలంలోనిఅందరూ సర్పంచులు, అందరూ ఎంపీటీసీలు,లోకల్ పంచాయతీ నాయకులు, మరియు వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న సబ్సిడీ ఉలవలను మండలంలోని రైతులు సద్విని చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎన్.రెడ్డప్ప అన్నారు.శుక్రవారం మండల వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేరుశెనగ విస్తీర్ణముకు వేరుశెనగ పంటకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు 80% రాయితీతో ప్రభుత్వం 345 క్వింటాళ్లు సరఫరా చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఖరీఫ్ సీజన్లో మండలంలో వేరుశెనగ సాధారణ విస్తీర్ణం 2680 హెక్టార్లు ఉండగా వర్షాభావ పరిస్థితుల కారణంగా 615 హెక్టార్లకు మాత్రమే రైతులు సాగు చేశారని,మిగిలిన భూమిని వేరుశెనగ సాగుచేయకుండా భూమి అలానే బీడు పెట్టేసిన రైతులు,సమీప రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకున్న రైతులకు ఉలవలు ఎకరాకు 10 కేజీలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి రఖిబా అన్నారు.ఉలవలు ఒక కేజీ పూర్తి ధర 108 రూపాయలు కాగా సబ్సిడీ 86.40 రూపాయలు పోను రైతులు 21.60 రూపాయలు, చెల్లించి తమ సమీప రైతు భరోసా కేంద్రంలో ఉలవలు తీసుకోవాలని రైతులకు సూచించారు.

నేడు సోమల మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -సోమల: సోమల మండల సాధారణ సర్వసభ్య సమావేశం నేడు ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు గదిలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఎంపీపీ ఈశ్వరయ్య కోరారు. ముఖ్యంగా అధికారులు తమ ప్రగతి నివేదికలను తమ వెంట తీసుకురావాలని కోరారు.

వైద్య సిబ్బంది లక్ష్యాలను విధిగా సాధించాలి

ప్రజాశక్తి - సోమల: ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేసే వైద్య సిబ్బంది తమకు కేటాయించిన లక్ష్యాలను సాధ్యమైనంత త్వరగా కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా ఆరోగ్య గణాంక అధికారి జార్జ్ అన్నారు. సదుం మండలం చెరుకు వారి పల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలోని విధిగా కాన్పులు జరగాలని, వైద్యాధికారిని గిరీష్ రెడ్డి, నీలకంఠ, జానకి, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 259/21

యం.పద్మమ్మ ...వాది

Vs

మన్నెమాల మహేశ్వరరెడ్డి ...ప్రతివాది

టు

మన్నెమాల మహేశ్వరరెడ్డి

తండ్రి వెంకురెడ్డి

కరస్పాండెంటు ఆఫ్ శ్రీ వెంకటేశ్వర జూనియర్ మరియు డిగ్రీ కళాశాల, చిల్లకూరు గ్రామం మరియు మండలం, తిరుపతి జిల్లా.

నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసు నందు గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టువారు మీకు నోటీసును తేది.06–09–2023 వాయిదా వేసియున్నది కావున మీకు ఎట్టి అభ్యంతరము అయినా వున్న యెడల పై తెలిపిన కోర్టునందు 06–09–2023 తేదీన ఉదయం గం॥ 10–30 ని॥లకు స్వయంగా కాని వకీలు ద్వారా కానీ హజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల మీ తరపున ఎటువంటి ఆక్షేపణలు లేనట్లుగా భావించి మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.శ్రీనివాసులు
బి.బాల ప్రదీప్
వాది తరపు న్యాయవాదులు
సెల్: 9494644045

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నా క్లయింట్ టి.జయశంకర్ సూచనల మేరకు దిగువ పేర్కొన్న షెడ్యూలు ఆస్థి లేట్ టి.జయలక్ష్మి గారికి చెందినదని వారి తదనాంతరం వారస్తరీత్యా నా క్లయింట్ టి.జయశంకర్ మరియు వారి సోదరులు టి.గణేష్, టి.భాస్కర్ పొందివున్నారు. వారి జాయింటు కుటుంబ భాగపరిష్కార దస్తావేజు ద్వారా మరియు నా క్లయింట్ సోదరుడు టి.గణేష్ వ్రాయించి ఇచ్చినటువంటి శెటిల్‌మెంట్ పత్రము ద్వారా క్రింది ఆస్థిపై నా క్లయింట్ పూర్తి హక్కు కలిగి ఉన్నారు. ఇప్పుడు నా క్లయింట్ టి.జయశంకర్ క్రింద పేర్కొన్న షెడ్యూలు ఆస్థిని వి.జగన్నాథం, తిరుపతి వాస్తవ్యులు గారికి విక్రయించుటకు నిశ్చయించుకున్నారు. కావున క్రింద పేర్కొన్న షెడ్యూలు ఆస్థిపై ఎటువంటి ఆక్షేపణలు, ఆరోపణలు ఎవరికైనను ఉన్న ఎడల ఈ ప్రకటన ప్రచురించిన తేది మొదలు ఏడు (7) దినముల లోపల క్రింద తెలిపిన అడ్రస్సుకు తెలియపరచవలసినదిగా తెలియజేయడం అయినది.

SCHEDULE: 1st item: Tirupati Dist.- Tirupati Sub.Dist.- Tirupati Urban Mandal- Tirupati Town- Ward No.19 S.T.V.nagar Residential area Sy.No.60-1 D.No.19-4-339 ad-measuring an extent of 59.44 sq yds or 534.66 sq ft of site in this 463.32 sq ft of RCC roofed house bounded on : **East:** Property of T Ganesh, **West:** Road, **North:** House of Venugopal, **South:** Property of T.Bhaskar. Measurements East to West : 29.7 ft or 4.117, North to South : 18 ft or 12.886

2nd item: Tirupati Dist.- Tirupati Sub.Dist.- Tirupati Urban Mandal- Tirupati Town- Ward No.19 S.T.V.nagar Residential area Sy.No.60-1 D.No.19-4-339/B ad-measuring an extent of 29.8 sq yds or 268.2 sq ft of site in this 247.34 sq ft of RCC roofed house bounded on : **East:** Road, **West:** Executant House, **North:** House of Venugopal, South: Property of T Bhaskar, Measurements East to **West:** 14.9 ft or 4.544, North to South : 18 ft or 12.886

కటారి మహేష్, అడ్వకేట్
డి.నెం.19-12-351, బైరాగిపట్టెడ, తిరుపతి. సెల్: 9652405240

తండ్రీ కొడుకుల మధ్య ఘర్షణ.. కొడుకు మృతి



ప్రజాశక్తి -దొరవారిసత్రం: మండల పరిధిలోని ఆనేపూడి పంచాయతీ పడమటి కండ్రిగ గ్రామానికి చెందిన తండ్రీ కొడుకు మధ్య జరిగిన ఘర్షణలో కొడుకు మృతి చెందాడు. వెంకట కష్ణయ్య కొడుకు వెంకటేశు (24) రోజూ మద్యం సేవించి తండ్రిపై గొడవ చేస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి వెంకటేశు మద్యం సేవించేందుకు తన తండ్రి వద్దకు వెళ్లి రూ.200 ఇవ్వమని గొడవ పడ్డాడు. దీంతో తండ్రికి కోపం రావడంతో పక్కనే ఉన్న రోకలి బండ తీసుకుని కొడుకు తలపై బలంగా కొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే కుప్పకూలాడు. దీంతో చుట్టుపక్కల ఉన్న వారందరూ గాయపడిన అతడిని 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసును ఎస్సై తిరుమలరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కరెంటు షాక్‌తో ఒకరి ....

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మండల పరిధిలోని నెల్లూరుపల్లి గ్రామానికి చెందిన కే. కోటిరెడ్డి(37) అను అతను శుక్రవారం కరెంటు షాక్ గురై మృతి చెందాడు. వివరాలు ఇలా.. కోటిరెడ్డి గురువారం సాయంత్రం తన పశువులను తోలుకొని వచ్చేందుకు గ్రామానికి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి వెళ్లాడు. పొలాల్లో ఉన్న కరెంటు తీగలు తగిలి మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు బంధువులు కోటిరెడ్డి ఇంటికి రాకపోవడంతో గ్రామస్థులు అందరూ కలిసి వెతకడంతొ గురువారం కనబడలేదు. శుక్రవారం ఉదయం మళ్ళీ వెతకడంతో పంట పొలాల్లో మృతి చెంది ఉండటం గమనించిన గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ తిరుమల రావు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు మతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బోరు మోటార్లు చోరీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ

బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని వెస్టువరత్తూరు గ్రామంలోని పంచాయతీ బోరు మోటారు విద్యుత్ వైర్లను గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి చోరీ చేశారు. దీంతో మోటారు పనిచేయకపోవటంతో గ్రామస్తులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. చోరీపై గ్రామ సర్పంచ్ సుప్రియ స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన వీరాఘవరెడ్డి. వీరాఘవులు, భాస్కరెడ్డి పొలంలో నీటి కోసం బోరుకు అమర్చిన మోటార్ల వైర్లు గురైయ్యాయని చోరీ తెలిపారు. పంటలకు నీటిని చేయటం కోసం మోటారు వద్దకు వెళ్లగా మోటార్లుకు ఉన్న వైర్లును గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు తెలిపారు. దీంతో మోటారు పనిచేయటం లేదని, పంటలు ఎండిపోతున్నాయన్నారు. చోరీకి గురైన వైర్ల విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని తెలియజేశారు.

సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-నగరి : మున్సిపల్ పరిధి సత్రవాడ దళితవాడలో సారా విక్రయిస్తున్న టిఎన్ కుప్పయ్య (45) అనే వ్యక్తిని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ వర్ధనాదేవి అరెస్ట్ చేశారు. శుక్రవారం సమాచారం మేరకు సారా విక్రయాలపై ప్రాంతంలో సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించిన ఆమె సారా విక్రయిస్తున్న కుప్పయ్యను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా ముద్దాయికి రిమాండ్ విధించి సత్యవేడు సబ్‌జైలుకు పంపారు.

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-యాదమరి: సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. వరదరాజులపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సంత గేటు గ్రామంలో ప్రతి గడపనూ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . గ్రామ సచివాల పరిధిలోని వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన వారికి అందించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, TIRUPATI

E.P.No. 24 /2019

Arb.Case. No. 02 /2018

Between:

M/s. Shriram Transport Finance Co., Ltd., Tirupati rep., by its G.P.A. Holder ...Decree Holder

And:

S.Srinivasulu and others .....Judgment debtor

PUBLIC AUCTION SALE NOTICE

That the above E.P. is filed by the D.Hr for attachment and sale of the below schedule mentioned immovable propertytowards realization of the amount payable by the above named J.Drs to the D.Hr company and the Hon'ble court ordered for sale of 'C' schedule property in Public Auction on 12-09-2023. So, the interested bidders/purchasers may participate in the sale to be conducted by the Hon'ble court on the above said date.

SCHEDULE A: Chittoor District Sri Balaji Registration District - Tirupati Sub Dist. Tirupati Town, Municipality Ward No.5 Sarojinidevi Layout Residential Area in Survey No.60/1 measuring East to West on Northern side 78 ft or 23.790 Mts, East to West on Southern Side 98 ft. or 29.890 Mts, North to South on Eastern Side 90 ft. or 27.450 Mts, North to South on Western Side 88 ft. or 26.840 Mts admeasuring 7832 Sq. Fts or 870.22 Sq. Yards vacant site bounded on

East : Alipiri Road,
West : D. No.5-5-301, House of E. Jagannadhachari,
North : S.D. Layout,
South : D. No.5-5-302C, House of K. Mangamma and vacant site belongs to V. Munaswamy Chetty.

SCHEDULE - B: 1/39 undivided share of site in 'A' Schedule is 22.31 sq. yards undivided share and interest in the aforesaid premises described In "A" Schedule that is of the extent of 22.31 sq, yards in the 870.22 sq. yards of land; and the right to use and enjoy the common areas and amenities etc., pertaining to the flats in buildings SIRIGIRI TOWERS aforementioned.

SCHEDULE - C: All that FINISHED FLAT bearing No.A, D.No. No.5-5-52, in the 3rd Floor admeasuring (including common area) 1077 sq. feet situated in the building known as SIRIGIRI TOWERS in the premises described in 'A' schedule set out supra located at Sarojinidevi Road in T.S. No.60/1 of Tirupati Town together with all the doors, doorways, ventilators, almirahs, electrical installations and sanitary wa connection bearing S.C. No.05902054895 and bounded on the

East : Open to Sky;
West : Common Corridor with Entrance;
North: Flat bearing No.B in Third Floor;
South: Open to Sky

Note: 'C' Schedule Apartment flat along with 'B' schedule undivided share in the 'A' schedule landed property is valued at Rs.15,00,000/

Court Auction dt: 12-09-2023
Time: 10.30 AM. onwards
Place: Hon'ble V add District Judge's court, Tirupati

(By Order of the Court)
M.N. Mani, B.A., B.L.,
Advocatelor Petitioner/D. Hr